గోనె సంచుల కొరత లేకుండా చూడాలి : ఆర్‌డిఒ

ఉంగుటూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గోనె సంచులు ప్రతి రైతుకూ అందేలా చర్యలు చేపట్టాలని ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉంగుటూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంచులు అడిగిన ప్రతి రైతుకూ కొరత రాకుండా చూడాలని సూచించారు. ఉంగుటూరు మండలంలో ఈ సీజన్లో 20 లక్షల గోనె సంచులు అవసరం అవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఈ నెల 10వ తేదీ నాటికి 10 లక్షల సంచులు సిద్ధం చేయనున్నామని చెప్పారు. రావులపర్రు, నాచుగుంట మిల్లుల వద్ద అందుబాటులో ఉన్న సంచుల వివరాలను ఆరా తీశారు. ఎల్‌పిఎం భూములు, అసైన్డ్ భూములపై ఆర్‌డిఒ విఆర్‌ఒలను అడిగారు. తహశీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, సిఎస్‌డిటి స్వర్ణ దుర్గ, వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, ఆర్ఐ దావీదు రాజు, విఆర్‌ఒ పాల్గొన్నారు.

ఫలించిన 'ఆశా'ల ఆందోళన

ఆశావర్కర్ లక్ష్మీమంగ ఉద్యోగంలో కొనసాగుతుంది

ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు హామీ

మెడికల్ ఆఫీసర్‌ను ముసునూరు బదిలీ చేసిన డిఎంహెచ్‌ఒ

ఎంఎల్‌హెచ్‌పిపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - టి.నర్సాపురం

మండలంలోని టి.నరసాపురం పంచాయతీ పరిధిలో గండిగూడెం గ్రామ ఆశావర్కర్ కాసగాని లక్ష్మీమంగ ఉద్యోగ బాధ్యతల్లో కొనసాగుతుందని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు అన్నారు. లక్ష్మీమంగను విధుల నుంచి తొలగించినందుకు నిరసనగా గత ఎనిమిది రోజులుగా ఆశావర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నారు. ఆశావర్కర్ల రాష్ట్ర నాయకురాలు పోచమ్మ, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.లింగరాజు, నాయకుల మద్దతుతో ఆశావర్కర్ల ధర్నా ఉధృతమైంది. ఆశావర్కర్‌కు అన్యాయం శీర్షికన ప్రజాశక్తిలో వార్త కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా యంత్రాంగం కదిలింది. గురువారం ఆశావర్కర్ల ధర్నా శిబిరాన్ని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు, డిఎంహెచ్‌ఒ సందర్శించి ఆశావర్కర్ల యూనియన్ నాయకురాలు పోచమ్మ, ఆందోళనకారులతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యను వారికి వివరించారు. డిఎంహెచ్‌ఒతో, స్థానిక డాక్టర్‌తో పంచాయతీ కార్యదర్శితో సమావేశం నిర్వహించి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ నెలవారి మీటింగ్ అని చెప్పి సంతకాలు తీసుకుని ఆ సంతకాలను లక్ష్మీమంగను విధులు నుంచి తొలగించడానికి స్థానిక మెడికల్ ఆఫీసర్ ఉపయోగించారని కార్యదర్శి, ఎఎన్‌ఎంలు ఎంఎల్‌ఎకు తెలిపారు. ఆశావర్కర్ లక్ష్మీమంగను విధుల నుంచి తొలగించలేదని, ఫిర్యాదులు మాత్రం వచ్చాయని ఎంఎల్‌ఎకు డిఎంహెచ్‌ఒ తెలిపారు. అయితే అప్పటికే స్థానికంగా పనిచేస్తున్న మండల వైద్యాధికారి జె.కల్పనారాణిని ముసునూరు బదిలీ చేసినట్లు తెలిపారు. సమస్యపై ఎంఎల్‌ఎ బాలరాజు మాట్లాడుతూ లక్ష్మీమంగ యథావిధిగా విధులలో కొనసాగుతుందని చెప్పారు. రేపటి నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎంఎల్‌హెచ్‌పి నాగబాబుపై విచారణకు ఆదేశించారు. కూటమి ప్రభుత్వం చిన్నచిన్న ఉద్యోగులకు అండగా ఉంటుందన్నారు. ఏదైనా ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలి తప్ప ఉద్యోగాలు తీసే వరకు రాకూడదన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల రాష్ట్ర అధ్యక్షులు పోచమ్మ మాట్లాడుతూ న్యాయం పక్కన నిలిచిన ఎంఎల్‌ఎ బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆశావర్కర్లకు ఎవరికి ఇబ్బంది

ఆశావర్కర్లతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు

వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని, అన్యాయంగా ఎవరిని విధుల నుంచి తొలగించిన ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. టి.నర్సాపురంలో రాజకీయ గ్రూపు బేధాల వల్లే ఆమెను ఉద్యోగం నుంచి తీసివేయాలనే ప్రయత్నం చేశారని తెలిపారు. ఆశావర్కర్ లక్ష్మీమంగ విధుల్లో కొనసాగుతోందని ఎంఎల్‌ఎ, డిఎంహెచ్‌ఒ చెప్పడంతో ఆశా వర్కర్లు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు అడపా నాగరాజు, టిడిపి అధ్యక్షులు నాయుడు రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామమూర్తి, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు నల్లూరి చలపతిరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు బొంతు సత్యనారాయణ, బిజెపి నాయకులు చాత్రాతి యుగంధర్, పాలేటి సత్యనారాయణ, కొరివి శేషు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిరసన దీక్షలో పాల్గొన్న నేతలు

విశాఖ ఉక్కును ప్రయివేటీకరించొద్దు

రైతు, వ్యవసాయ, కార్మిక, కౌలు రైతు, చేతివృత్తిదారుల సంఘాల ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఏలూరులో గురువారం నిరసన దీక్ష చేపట్టారు. స్థానిక వసంత మహల్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ చేయొద్దంటూ రైతు, వ్యవసాయ, కార్మిక, కౌలు రైతు, చేతివృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకారులు కదంతొక్కారు. ఈ సందర్భంగా రైతు సంఘం (అన్నే భవనం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఎపి రైతు సంఘం (స్ఫూర్తి భవనం) రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, బిఎఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కారు చౌకగా అమ్మేసే చర్యలు చేపట్టడం దుర్మార్గమని విమర్శించారు. అందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం తగదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. అలాంటి పరిశ్రమను ప్రయివేటీకరిస్తే చూస్తూ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రైతులు త్యాగం చేసి 30 వేల ఎకరాల భూములు ఇచ్చారని గుర్తుచేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంతగనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాలుగువేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించే ప్రయత్నాలను వెనక్కి కొట్టిన కార్మిక వర్గానికి అభినందనలు తెలియజేశారు. పోరాడితేనే విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకోగలమని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మే ప్రయత్నాలు ఆపకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షకు ఎఐటియుసి కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు, జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ, చెంగల వెంకటేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోపి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు, బికెఎంయు నాయకులు కె.వసంతరావు, గొలిమే బాల యేసు, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు కొమ్మన సాంబశివరావు, సాదే బాబూప్రసాద్, ఎఐటియుసి నాయకులు పుప్పాల కన్నబాబు, యు.హేమశంకర్, గొర్రెల మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు ఫోటేలు పెంటయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య, చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు పాల్గొన్నారు.

లకింపూర్ ఖేరి రైతు ఉద్యమ అమరవీరులకు నివాళి

ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులపై 2021లో అప్పటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు కార్లతో తొక్కించిన ఫలితంగా మరణించిన రైతు ఉద్యమ అమరవీరులకు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు నివాళులర్పించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

సిఐటియు ఆధ్వర్యాన ఆశా వర్కర్ల ధర్నాలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని బంగినపల్లితోటలో, కోనేరుపేటలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.రాజు మాట్లాడుతూ ఆశ కార్యకర్త కె.లక్ష్మీమంగను గత కొన్నినెలలుగా ఎంఎల్‌హెచ్‌పి నాగబాబు మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. నాగబాబుపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు రాజకీయ అధికార అండదండలతో ఆశావర్కర్‌ను తొలగించాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, ఆశా కార్యకర్తకు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా టెర్మినేషన్ ఆర్డర్ ఇచ్చేందుకు సిద్ధపడటం చాలా అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పి.కమల, కె.కుమారి, విఆర్.స్వాతి, పి.లక్ష్మి, ఇ.నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం : మండలంలోని అంతర్వేదిగూడెం, దొరమామిడి, నందాపురం, కోట రామచంద్రపురం, పులిరామన్నగూడెం, పిహెచ్‌ఎల్‌లోని ఆశావర్కర్లు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.నాగమణి మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్కర్లు రోజురోజుకు వేధింపులకు గురవుతున్నారు. తొలగించిన ఆశావర్కర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ మండల కార్యదర్శి మంగతాయారు, పోసమ్మ, శాంతకుమారి, గంగాదేవి, బేబి, లక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : బయ్యన్నగూడెం పిహెచ్‌సి వద్ద ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ పిహెచ్‌సిలో తప్పు చేసిన వ్యక్తిని తొలగించకుండా, నిర్దోషి అయిన ఆశావర్కర్‌ను తొలగించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.గంగారత్నం, రోజా,

నూజివీడులో...

బి.పోసి, లక్ష్మిరాణి, కె.నాగమణి, ఎం.సుజాత, వై.విజయలక్ష్మి, పి.నాగ మణి, కె.సుజాత, జయలక్ష్మి, ఎం.సంతోషం, కె.రాధ, ప్రభావతి, సువార్త, శాంతకుమారి, పద్మావతి, ఆర్.జగతి, నలిని పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : ఆశావర్కర్లపై పెరుగుతున్న రాజకీయ కక్ష సాధింపులను వెంటనే ఆరికట్టాలని, టి.నర్సాపురం మండలం గండిగూడెం ఆశావర్కర్ కె.లక్ష్మీమంగను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి సిహెచ్.నీలాంబరం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆగిరిపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి జె.జగన్మోహనరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి సత్తు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కుక్కునూరు : టి.నర్సాపురం పిహెచ్‌సి ఆశా వర్కర్ లక్ష్మీమంగ అక్రమ తొలగింపునకు నిరసనగా గత ఆరు రోజుల నుంచి విధులు బహిష్కరించి ఆశావర్కర్లు ఆందోళన చేస్తున్నారు. గురువారం విధులు బహిష్కరించి కుక్కునూరు, అమరవరం పిహెచ్‌సిల వద్ద ఆశాలు మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ ఇటీవల డిఎంహెచ్‌ఒను యూనియన్ కలిస్తే మళ్లీ విచారణ చేస్తామని హామీ ఇచ్చారని, కాని నేటివరకూ విచారణ ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడనాడి, తొలగించిన ఆశావర్కర్ లక్ష్మీమంగను తిరిగి విధుల్లోకి తీసుకుని, మెడికల్ ఆఫీసర్‌పై, ఎంఎల్‌హెచ్‌పి నాగరాజుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.నాగేంద్రరావు, ఆశాలు కారం రాజేశ్వరి, కాక బాపనమ్మ, కంగాల తులసి, మారతమ్మ, రాజ్యలక్ష్మి, సుశీల, సక్కుబాయ్, ఆదెమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కలిదిండి : ఆశావర్కర్ లక్ష్మీమంగను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మూలలంక, కోరుకొల్లు గ్రామాల్లోని పిహెచ్‌సిల వద్ద ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఆశావర్కర్ లక్ష్మీమంగను తొలగించిన ఎంఎల్‌హెచ్‌ఒపై చర్యలు తీసుకోవాలని, ఆశావర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు డి.అరుణాదేవి, ఎం.కాంతామణి, విమల, విజయ, రమాదేవి, ఝాన్సీ, రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసునూరు : ముసునూరు, రమణక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. వైద్యులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దాల సునీత, కొండేటి ఝాన్సీలక్ష్మి, గద్దల సుబ్బమ్మ, కంబాల నాగేశ్వరమ్మ, కరుణ, మార్తమ్మ, కుమారి, రాణి, బి.సునీత, బి.స్వాతి, కరుణమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భీమడోలు : మండలంలోని పూళ్ల, గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఆశా కార్యకర్తలు ఆందోళన చేశారు. ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆశావర్కర్ యూనియన్ నాయకులు పద్మ, నయోమీ, ఉదయమణి నాయకత్వం వహించారు. తొలగించిన ఆశా కార్యకర్తను విధుల్లోకి తీసుకోకుంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మైక్రో ఆర్ట్స్ దసరా శిక్షణ శిబిరం ప్రారంభం

ఏలూరు : బియ్యం గింజలపై అక్షరాలు రాయడం ద్వారా జాతీయ స్థాయి ప్రచారం ద్వారా తాను ఉపాధి పొందానని దోర శివప్రసాద్ అన్నారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో 3, 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్న మైక్రో ఆర్ట్స్ దసరా శిక్షణ శిబిరం గురువారం ప్రారంభమైంది. శిక్షణ శిబిరాన్ని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ ఉదయం తొమ్మిది

గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. మూడు రోజుల్లో బియ్యం గింజలపై అక్షరాలు రాయడం దోర శివ ప్రసాద్ నేర్పిస్తారని, అగ్గిపుల్లల మీద బొమ్మలు గీయడం మేతర సురేష్‌బాబు నేర్పిస్తారని చెప్పారు. అదేవిదంగా ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటలకు ఎఆర్‌డిజికె హైస్కూల్‌లో కర్రసాము శిక్షణ కూడా ఏర్పాటు చేశామని వివరించారు. ఒఎంజి అవార్డ్ విన్నర్ దోర శివశంకర్, ప్రభుత్వ బాలికల హైస్కూల్ టీచర్ సుధాకర్ మాట్లాడారు.

కొత్త కలెక్టరేట్ నిర్మాణం సాధ్యమేనా..!

అద్దె భవనంలో కొనసాగుతున్న ప్రస్తుత కలెక్టరేట్

కలెక్టరేట్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కసరత్తు

40 ఎకరాలు అవసరమని ప్రాథమిక అంచనా

ప్రతిపాదనలు సిద్ధం చేసే దిశగా అడుగులు

కలెక్టరేట్ నిర్మాణంపై సర్వత్రా చర్చ

ప్రజాశక్తి - భీమవరం

ప్రస్తుతం అద్దె భవనంలో కలెక్టరేట్ కార్యకలాపాలు సాగుతున్నాయి. దీంతో కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రతిపాదనలు సిద్ధం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఒకేచోట కార్యకలాపాలు ఉండే విధంగా ప్రణాళిక రూపొందించారు. దీనికి సుమారు 40 ఎకరాలు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే భీమవరంలో ఇంత మొత్తంలో భూమిని సేకరించాలంటే కోట్ల రూపాయలు అవసరం. భీమవరం మార్కెట్ యార్డులో కలెక్టర్ నిర్మాణానికి గత ప్రభుత్వం జిఒ కూడా జారీ చేసింది. ఈ జిఒను రద్దుచేసి కలెక్టరేట్ నిర్మించాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త కలెక్టరేట్ నిర్మాణం సాధ్యమేనా అనేదానిపై తీవ్ర చర్చ సాగుతోంది.

గత వైసిపి ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన జరిగింది. 2022 ఏప్రిల్ 4న భీమవరం జిల్లా కేంద్రంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడింది. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలనాపరంగా సౌకర్యంగా ఉంటుందని వైసిపి ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో ఇంటిగ్రేడ్ కలెక్టరేట్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఈ నిర్మాణం కోసం భీమవరంలో అనువైన స్థలం కోసం జిల్లా ఏర్పాటు ముందు నుంచి అన్వేషణ చేస్తోంది. అయితే కలెక్టరేట్ నిర్మాణ ప్రతిపాదనలు ఆమోదం, నిర్మాణం సమయం పట్టే అవకాశాలున్నా నేపథ్యంలో తాత్కాలికంగా ఏడో వార్డులో ఉన్న శ్రీ చైతన్య ఇంజినీరింగ్ భవన సముదాయాల్లో అద్దె ప్రాతిపాదికన ఇంటిగ్రేడ్ కలెక్టరేట్ ఏర్పాటు చేశారు. అయితే జిల్లాకు తొలి కలెక్టర్‌గా పి.ప్రశాంతి, రెండో కలెక్టర్‌గా సుమిత్ కుమార్ బాధ్యతలు నిర్వర్తించారు. మూడో కలెక్టర్‌గా సి.నాగరాణి నియమితులై బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కలెక్టరేట్ మాత్రం నాటి నుంచి నేటి వరకూ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. దీంతో జిల్లా కేంద్రమైన భీమవరంలో శాశ్వత కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే కలెక్టరేట్ నిర్మాణానికి 40 ఎకరాలు అవసరమని ప్రాథమిక అంచనా వేశారు. ఆ దిశగా భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) జిల్లా అధికారులకు ఆదేశించారు.

జిఒ రద్దు చేసే ఆలోచనలో కూటమి ప్రభుత్వం

వైసిపి హయాంలో భీమవరం ఎఎంసి స్థలాన్ని కలెక్టరేట్ కోసం కేటాయించారు. ఉత్తర్వులు కూడా జారీచేశారు. రెవెన్యూ శాఖ మరో అడుగు ముందుగేసి ఆర్‌అండ్‌బి శాఖకు బదలాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అప్పట్లో నిధులు మాత్రం విడుదల చేయలేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయమై ప్రభుత్వం పక్కనపెట్టేసింది. మార్కెట్ కమిటీ

భీమవరం కలెక్టరేట్

స్థలాన్ని ఇచ్చేది లేదంటూ అప్పట్లో మార్కెట్ యార్డ్ పాలకవర్గం కూడా వ్యతిరేకించింది. అప్పటి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక సమాచారం కూడా ఇచ్చారు. అయితే వైసిపి ప్రభుత్వం మార్కెట్ కమిటీ స్థలాన్ని జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించింది. దీంతో ఎఎంసి ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై మార్కెటింగ్ శాఖ తర్జనభర్జనలు పడింది. రెవెన్యూశాఖకే స్థలం చూపించాలంటూ లేఖ రాసింది. అయితే ఇంతవరకూ భీమవరం ఎఎంసి విషయంపై అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేకపోయారు. ఈ క్రమంలో కలెక్టరేట్‌తోపాటు, జిల్లాకు చెందిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ ఒకే చోట నిర్మించాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అదే జరిగితే దాదాపు 40 ఎకరాల భూమి అవసరం కానుంది. ప్రస్తుతం కేటాయించిన ఎఎంసిలో 20 ఎకరాల భూమి మాత్రమే ఉంది. కార్యాలయాలన్నీ నిర్మించడానికి ఆ స్థలం సరిపోదు. ఫలితంగా అవసరమైన భూమి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ నేపథ్యంలో గతంలో ఇచ్చిన జిఒను రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేసిందని తెలిసింది. ఎంఎల్‌ఎ అంజిబాబు సైతం కొత్త స్థలాన్ని సేకరించేందుకే మొగ్గుచూపుతున్నారు. దాంతో కలెక్టరేట్ విషయం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

కార్యాలయాలన్నీ ఒకేచోట ఏర్పాటుకు చర్యలు

ప్రస్తుతం జిల్లా కార్యాలయాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. అద్దె భవనంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అందులోనే అత్యధిక జిల్లా కార్యాలయాలను నిర్వహిస్తున్నారు. డిఆర్‌డిఎ, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ వంటి కార్యాలయాలను మాత్రమే ఇతర చోట్ల ఉన్నాయి. అద్దె భవనంలో కార్యాలయాలకు సరైన వసతులు లేవు. కలెక్టరేట్ ఏర్పాటు సందర్భంలో ఏలూరు నుంచే ఫర్నీచర్‌ను ఇక్కడకు తెచ్చుకున్నారు. దాతల సహకారంతో వసతులు ఏర్పాటు చేసుకున్నారు. మరోవైపు కార్యాలయం ఊరుకి దూరంగా ఉంది. జనాలు కలెక్టరేట్ కు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దాంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉంటే రవాణా సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. కొత్త కలెక్టరేట్ ఆ విధంగా ఏర్పాటు చేయాలని కూటమి నేతలు ఆలోచన చేస్తున్నారు. గతంలో కేటాయించిన ఎఎంసికి రవాణా సౌకర్యం ఉంది. కానీ ఎఎంసిని కోల్పోతే కొత్తగా ఏర్పాటు చేయడం మళ్లీ కష్టతరమవుతుంది. నియోజకవర్గ పరిధిలోనే ఎఎంసి ఉండాలి. ప్రధాన రహదారులకు ఆనుకుని ఏర్పాటు చేయాలి. గోదాములు నిర్మించాలంటే అదనంగా నిధులు కేటాయించాలి. ఇవన్నీ సాధ్యమయ్యే పనికాదు. దాంతో కలెక్టరేట్ కొత్తగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే భీమవరంలో కలెక్టరేట్ నిర్మించాలన్నది పెద్ద సవాల్‌గా మారింది. భీమవరంలో భూమి విలువ కోట్లకు పడగలెత్తింది. దీంతో 40 ఎకరాలు సేకరించాలన్నది సాధారణ విషయం కాదు. ఈ నేపథ్యంలో నూతన కలెక్టరేట్ నిర్మాణం సాధ్యమేనా అనేదానిపై చర్చ సాగుతుంది.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

గతంలో భీమవరం కలెక్టరేట్‌కు కేటాయించిన మార్కెట్ యార్డ్ స్థలంలో ఎంపెడా భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ మార్కెట్ యార్డులోకి తరలిస్తున్నారని జోరుగా ప్రసారం సాగుతోంది. దీనిపై జిల్లా రెవెన్యూ శాఖ ఒక ప్రకటన కూడా ఇటీవల విడుదల చేసింది. మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్నది ఎంపెడా భవనం మాత్రమేనని స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆ భవనంలోకి తరలించడం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు తెలిపారు. ఇటువంటి ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని హెచ్చరికలు కూడా జారీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఎక్కడ నిర్మించేది ఇంకా నిర్ధారణ కాలేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేస్తే తెలియజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటువంటి ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని డిఆర్‌ఒ హెచ్చరించారు.

పిల్లల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

అంగన్‌వాడీలో కలెక్టర్ తనిఖీలు

ఆగిరిపల్లి: అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను తమ సొంత పిల్లలుగా ఆదరించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఆగిరిపల్లిలోని అంగన్వాడీ కేంద్రం-5ను కలెక్టర్ వెట్రిసెల్వి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు, గేయాలను కలెక్టర్ ఆలకించారు. మీ కన్న బిడ్డలలాగ ఆదరించాలని అంగన్వాడీ కార్యకర్తకు, ఆయాకు సూచనలు ఇచ్చారు. పిల్లల ఆరోగ్య విషయంలో ఆయాలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, ఆరోగ్య లోపాలు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి వైద్య సేవలు

చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

అందించేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముందుగా తహశీల్దారు కార్యాలయంలో తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రీవెన్స్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారాల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటు నూజివీడు ఆర్‌డిఒ వై.భవానీశంకరి, తహశీల్దార్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

ఏలూరు అర్బన్ : ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ఎపి టెట్ - 2024 తొలిరోజు గురువారం ప్రశాంతంగా జరిగాయి. వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సిబిఎస్ఇ పాఠశాలలో ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షకు మొత్తం 186 మందికి 163 మంది హాజరు కాగా 23 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఐదు గంటల వరకు జరిగిన పరీక్షకు మొత్తం 186 మందికి 171 మంది హాజరుకాగా 15 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం తెలిపారు.

మద్యం పాలసీని సవరించాలని ఐద్వా వినతి

ఏలూరు అర్బన్ : నూతన మద్యం పాలసీ విధానాన్ని సవరించాలని, నివాస ప్రాంతాల వద్ద మద్యం షాపులు పెట్టవద్దని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌కి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జిల్లా కమిటీ గురువారం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలారాణి మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వల్ల మహిళలు, చిన్నపిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఏలూరులోనే పని కోసం వచ్చిన ఒక మహిళపై ముగ్గురు పైసాచికంగా దాడి చేశారన్నారు. అలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నా మళ్లీ నూతన మద్యం పాలసీ విధానం పెట్టి ప్రయివేట్ వారికి అప్పజెప్పడం వల్ల

వినతిపత్రం అందిస్తున్న ఐద్వా నాయకులు

ప్రభుత్వం ఫ్రీగా డోర్లు తెరిచిందన్నారు. నూతన పాలసీ విధానంలో మార్పులు చేయాలని, సమయపాలన పెట్టాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.శారద, సిహెచ్.రాజ్యలక్ష్మి, ఎం.అరుణకుమారి పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి – ఉంగుటూరు

అంకితభావంతో పనిచేసే అధికారులు, ఉద్యోగులు బదిలీపై ఎక్కడికి వెళ్లినా గుర్తింపు ఉంటుందని నారాయణపురం సర్పంచి దిడ్ల అలకనంద అన్నారు. సచివాలయం కార్యాలయం వద్ద సర్పంచి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు, సచివాలయం సెక్రెటరీ ఎస్.దుర్గాధర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విజయ్, సర్వేయర్ బ్రూనో సాగర్‌లను పంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు.

తహశీల్దార్ దుర్గాప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి – ఉంగుటూరు

ఉంగుటూరు తహశీల్దారుగా అందరి మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్న బొడ్డేపల్లి దుర్గాప్రసాద్‌ను ఉంగుటూరు మండల కళింగ సంఘం గురువారం సన్మానించి జ్ఞాపిక అందించారు. ఉంగుటూరు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆయనకు ప్రభుత్వం తహశీల్దారుగా పూర్తి బాధ్యతలు (ఎఫ్‌ఎసి) అప్పగించడంతో ఉంగుటూరు తహశీల్దారుగా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందటం అభినందనీయమని కళింగ సంఘం అధ్యక్షుడు గురువెళ్లి రాజారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంపిటిసి సభ్యులు అరివెళ్లి మహాలక్ష్మీధనయ్య పాల్గొన్నారు.

కార్మికునికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న తోటి కార్మికులు

కలిదిండి :కూలి పనిచేసే సమయంలో చేతికి తీవ్ర గాయమైన ఉపాధి కోల్పోయిన సభ్యునికి తమకు తోచిన రీతిలో ఆర్థిక సాయం అందించి, కష్టసమయంలో మేమున్నామంటూ ధైర్యాన్నిచ్చారు. ఇటీవల కోట కలిదిండికి చెందిన లింగం సుబ్రహ్మణ్యం కూలి పనికి వెళ్లిన సందర్భంలో చేతికి గాయమైంది. క్రమేపీ చేయి కదల్లేని పరిస్థితిలోకి వచ్చింది. కూలి పనికి వెళ్లే స్థితి లేక ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మికులు సమావేశమయ్యారు. సభ్యుల ద్వారా వచ్చిన రూ.ఐదు వేలు బాధితుడు సుబ్రహ్మణ్యానికి ఆ సంఘం నాయకులు అక్బర్ బాషా, బత్తిన సూరిబాబు, పోతురాజు బాలాజీ, పరసా రాజేష్ అందించారు.

పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు

చింతలపూడి :ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు చింతలపూడి ఏరియా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఎ.నారాయణరావు తెలిపారు. దీంతో చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో మెడికో లీగల్ కేసుల విషయంలో జాప్యం లేకుండా సేవలందించడానికి మరింత దోహదపడుతుందన్నారు. చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ ఆదేశాలతో చింతలపూడి సిఐ రవీంద్ర, ఎస్ఐ కుటుంబరావు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రోషన్‌కుమార్‌కు, పోలీస్ డిపార్టుమెంట్‌కి చింతలపూడి ఏరియా ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంఒ హరిప్రియ హెడ్, హెడ్ నర్స్ ఫ్లోరెన్స్ నైటింగల్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

'వ్యవసాయ రంగానికి కూటమి పెద్దపీట'

ప్రజాశక్తి – ముసునూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని ముసునూరు మండల వ్యవసాయాధికారి ఎస్.మధుమోహన్ అన్నారు. మండలంలోని రమణక్కపేట గ్రామ సచివాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖాధికారి మధుమోహన్ మాట్లాడుతూ రసాయనిక, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని, సేంద్రియ ఎరువుల వాడకంతో పంటలు పండించాలని అవగాహన కల్పించారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ప్రజాశక్తి – ఆగిరిపల్లి

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని వ్యక్తిత్వ వికాసంతో లక్ష్యాన్ని సాధించాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ పూర్వపు జిల్లా గవర్నర్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లయన్స్ సేవా యజ్ఞంలో భాగంగా తోటపల్లి హీల్ పాఠశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన యువజన సాధికారత శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ బెజవాడ కార్యదర్శి డాక్టర్ కాసరనేని ధీరజ్ తన కుమారుడు మాస్టర్ శౌర్యధీర్ పుట్టినరోజు సందర్భంగా హీల్ ప్యారడైజ్ బాలలందరికీ అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ కెవి.రామారావు, లయన్ బి.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, క్యాంపస్ ఛైర్మన్ పిన్నమనేని ధన ప్రకాష్, సిఇఒ కూరపాటి అజయ్‌కుమార్, ప్రిన్సిపల్ బి.సాయిబాబు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు సీతారాం విరాళం

ముసునూరు :మండల కేంద్రమైన ముసునూరు రైస్ మిల్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహం ఏర్పాటుకు, సినిమా హాల్ సెంటర్ వద్ద విగ్రహం ఏర్పాటుకు టిడిపి మండల నాయకులు పాకనాటి సీతారాం రూ.24 వేలు కమిటీ సభ్యులకు అందించారు. నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పందుల స్వైర విహారాన్ని కట్టడి చేయాలి

మండవల్లి :పందుల స్వైర విహారానికి అడ్డుకట్ట వేసేలా యజమానులు కట్టడి చేసుకోవాలని, లేకపోతే పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని ఇఒపిఆర్‌డి ఆనంద్ బాబు హెచ్చరించారు. స్థానిక సచివాలయంలో ఆయన పందుల పెంపకం దారులతో గురువారం మాట్లాడారు. పందులు అధిక సంఖ్యలో గ్రామంలో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని గ్రామస్తుల నుంచి రిపోర్టులు వచ్చాయన్నారు. పందులు స్వైర విహారం చేయకుండా కట్టడి చేసుకోవాలని తెలిపారు. లేకపోతే పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నేరాలు – ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి – ఉంగుటూరు

చేబ్రోలు సాయిరాంపేటలో విద్యుదాఘాతంతో తుమ్మపాల సుభాష్ చంద్రబోస్ (40) గురువారం మృతి చెందినట్లు చేబ్రోలు ఎస్ఐ సూర్యభగవాన్ తెలిపారు. అతని ఇంటి సమీపంలో ఆలయం ద్ద మొక్కలకు నీళ్లు పోసేందుకు మోటారు ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై చనిపోయినట్లు భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విఆర్ఒ ఈశ్వరి పంచనామా రిపోర్టు రాశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువకునిపై కత్తితో దాడి

ప్రజాశక్తి – ముదినేపల్లి

పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడు కత్తితో మరో యువకునిపై దాడి చేసిన సంఘటన గురువారం రాత్రి మండలంలోని గురజలో చోటు చేసుకుంది. ఎస్ఐ డి.వెంకట్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెనుమల్లి పంచాయతీ పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన బస్తాటి సాయిశ్రీ కోటేశ్వరరావు(22) అదే గ్రామానికి చెందిన గోద్రు వీరబాబు(20) కుటుంబాల మధ్య గతంలో గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి సాయి శ్రీ కోటేశ్వరరావు గురజ సెంటర్లో ఉండగా గోద్రు వీరబాబు అకస్మాత్తుగా కత్తితో దాడి చేశాడు. గాయాలపాలైన కోటేశ్వరరావును బంధువులు గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్‌కుమార్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి – వేలేరుపాడు రూరల్

మండలంలోని కన్నాయిగుట్టలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కుంజా ముత్యాలు, గుంజ శిరమమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. తాము వ్యవసాయ పనులకు వెళ్లడంతో సామగ్రి కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. సామగ్రి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. విఆర్ఒ సంఘటనా స్థలానికి వెళ్లి పశీలించారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ప్రముఖ పర్యాటక కేంద్రంగా 'నూజివీడు'

రూ.2 కోట్లతో ఆలయం ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు పార్థసారధి, రామనారాయణరెడ్డి శంకుస్థాపన

ప్రజాశక్తి – ఆగిరిపల్లి

రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా నూజివీడు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. రాష్ట్రంలో దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆగిరిపల్లిలో కొండపై ఉన్న శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహస్వామి, దుర్గాపార్వతి సమేత మల్లిఖార్జునస్వామి ఆలయానికి రూ.రెండు కోట్లతో రెండు కిలోమీటర్ల మేర ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. దాతలు శ్రీమడుపల్లి రామనాగలక్ష్మీనారాయణరావు, వారి అన్న కుమారుడైన గోపాల్ వారి కుటుంబ సభ్యులతో నిర్మించిన శ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహస్వామి వార్ల కళ్యాణమండపాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయకత్వంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో దేవాలయాల పరిరక్షణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలో ఆలయాల కమిటీలు నియమించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలోని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మడుపల్లి రామనాగలక్ష్మీనారాయణరావు, అన్న కుమారుడైన గోపాల్ ఆర్థిక సహాయంతో కళ్యాణమండపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కళ్యాణ మండపాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి, ఎసిలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మంత్రులను శాలువాలతో, పుష్పగుచ్చాలతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఇద్దరు మంత్రులకు, కలెక్టర్ కె.వెట్రిసెల్వికి వేదపండితులతో, మంగళ వాయిద్యాలతో దేవాదాయశాఖ ఉప కమిషనరు డిఎల్‌వి. రమేష్‌బాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి సిహెచ్.రంగారావు, ఆలయం ఇఒ డి.సురేష్‌బాబు, స్వాగతం పలికారు.

టిడిపి కూటమి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని ప్రజలకు, రైతులకు ఎన్నికల సందర్భంగా టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి ఎ.రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో వివిధ రూపాల్లో మోపిన విద్యుత్తు, ఇతర భారాలను తగ్గిస్తామని, ఛార్జీలు పెంచబోమని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఆ హామీకి భిన్నంగా విద్యుత్ ఇంధన సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) 2022–23 సంవత్సరానికి సుమారు రూ.8114 కోట్ల భారం వేస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలతో విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి) నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. 2023 –24 సంవత్సరానికి సంబంధించి మరో రూ.11 వేల కోట్లకు పైగా సర్దుబాటు ఛార్జీల భారం మోపబోతున్నారని వార్తలు వస్తున్నాయని తెలిపారు. మొత్తం దాదాపు రూ.20 వేల కోట్ల భారం విద్యుత్ వినియోగదారులు, రాష్ట్ర ప్రజలపై పడుతోందని పేర్కొన్నారు. ఆ భారాన్ని సర్దుబాటు ఛార్జీల రూపంలో జనం నెత్తిన వేయటం అన్యాయమని తెలిపారు. తక్షణమే ఈ నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలిపారు. లేకపోతే మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సన్నద్ధమవుతారని పేర్కొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలని రాస్తారోకో

ప్రజాశక్తి – చింతలపూడి

ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా రేచర్ల నుంచి యర్రగుంటపల్లి రోడ్డు ఎందుకు నిర్మించడంలేదని, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య ప్రశ్నించారు. చింతలపూడి ఎర్రగుంటపల్లి వరకు రోడ్డు వేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రేచర్ల బస్టాండ్ వద్ద గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ చింతలపూడి నుంచి ఎర్రగుంటపల్లి మధ్య రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. ఈ గుంతల వల్ల అనేక బస్సులు రద్దయ్యాయని, ముఖ్యంగా ఎర్రగుంటపల్లి మీదుగా వెళ్లాల్సిన హైదరాబాద్ బస్సు గురుభట్లగూడెం రోడ్డు వైపు తిరిగి వెళ్తుందని, ఈ రహదారి బాగు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు కనీసం పట్టించుకో వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోకు టిడిపి, వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు రాస్తారోకో వద్దకు చేరుకుని ఆర్అండ్‌బి, పంచాయతీ అధికారులతో మాట్లాడి గోతులు పూడ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ రాస్తారోకోలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పి.సోమశేఖర్, తుర్లపాటి బాబు, జంగా రామచంద్రారెడ్డి, ముల్లపూడి కృష్ణ, సత్యనారాయణరెడ్డి, ఆరేపల్లి సుబ్బారావు, వైసిపి నాయకులు టి.కుటుంబరావు, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి – చాట్రాయి

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చనుబండ గ్రామంలో చాట్రాయి వ్యవసాయాధి కారి బి.శివశంకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. శివశంకర్ రైతుల వరి పొలాలను సందర్శించి సూచనలు, సలహాలు ఇచ్చారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మోరంపూడి శ్రీనివాస రావు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎ సాగర్, ఎల్ఎస్ఎ పవనకుమారి, కందుల కృష్ణ, గవర వెంకటేశ్వరరావు, విస్సంపల్లి రాజా, చిమటబోయిన పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఒకేషనల్ విద్యార్థులు

చాట్రాయి :మండలంలోని చిన్నంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి, పదో తరగతి, ఇంటర్ ఎలక్ట్రానిక్స్ కోర్సు చదువుతున్న విద్యార్థులు గురువారం చాట్రాయిలోని పవర్ డిస్ట్రిబ్యూషన్ సబ్ స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఎఇ సబ్‌స్టే షన్ పరికరాలు, సాంకేతిక టెక్నాలజీ, పనితీరును విద్యార్థులకు వివరించారు. ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు ప్రాక్టికల్‌గా విద్యుత్ పవర్ సరఫరా, టెక్నాలజీ, పరికరాల గురించి తెలుసుకోవడం తమ విద్యకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, లెర్నెట్ స్కిల్ ఒకేషనల్ ఉపాధ్యాయురాలు టి.జ్యోతి పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

మండవల్లి : ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు వైద్యం అందించే వైద్యులు లేకపోవడం బాధాకరమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు విమర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు ఉండడం లేదని రోగులు ఆయన దృష్టికి తీసుకురావడంతో గురువారం ఆయన వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో రోగులకు వైద్యం అందక నానా అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై సిహెచ్ఒ శ్రీనివాసరావును వివరణ కోరగా గత శనివారం నుంచి ఇన్‌ఛార్జిగా వేసిన డాక్టర్లు హాజరు కావడం లేదని, డిఎంహెచ్ఒ కార్యాలయానికి కూడా తెలియపరిచామని చెప్పారని వివరించారు.

ఉద్యోగుల జీవితాల్లో బదిలీలు తప్పనిసరి

ప్రజాశక్తి – ముదినేపల్లి

ఉద్యోగుల జీవితాల్లో బదిలీలు తప్పనిసరని ఎంపిపి శెట్టి సత్యనారాయణ అన్నారు. మండలం నుంచి బదిలీల్లో భాగంగా వివిధ నియోజకవర్గాలకు బదిలీపై వెళ్తున్న అధికారులకు గురువారం మండల పరిషత్ సమావేశంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఒ పి.మల్లేశ్వరి, ఎఒ రమణబాబు, ఇఒపిఆర్‌డి దూలం లక్ష్మీనారాయణ బదిలీల్లో భాగంగా వివిధ నియోజవర్గాలకు బదిలీపై వెళ్తున్న అధికారులను ఎంపిపి పూలమాలలతో సత్కరించారు.

ఏలూరు రైల్వే లోయర్ బ్రిడ్జిలో

నీరు రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి – ఏలూరు

ఏలూరు రైల్వే లోయర్ బ్రిడ్జిలో నీరు రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మధ్యతరగతి శాఖా మహాసభ కె.రామాంజనేయులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ జిల్లాలో రోడ్లన్నీ పాడైపోయాయని, నిర్మించాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలను అరికట్టాలని కోరారు. శాఖా మహాసభలో ఏలూరు నగరంలో పలు సమస్యలపై తీర్మానం చేశారు. ఈ సభలో వివిధ రంగాల సభ్యులు కట్ట సత్యనారాయణ, విజిఎంఆర్.కృష్ణారావు, బి.శ్రీనివాస్, పి.రవికుమార్, జి.శివకుమార్ పాల్గొన్నారు.

వేలేరుడు రూరల్ :పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించి పరిహారం ఇప్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ధర్మాల రమేష్, జిల్లా నాయకులు మడివి దుర్గారావు, మండల కమిటీ సభ్యులు మడకం ఏసుబాబు డిమాండ్ చేశారు. మండలంలోని రుద్రంకోట గ్రామంలో తొమ్మిదో గ్రామ శాఖ మహాసభ తుంగ నాగమణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎస్‌కె మహిబు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండలాన్ని యూనిట్‌గా తీసుకుని నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా తుంగ శ్రీనును శాఖ సభ్యులందరూ ఎన్నుకున్నారు.

విత్తన పరిశోధన కేంద్రం భూమిని సర్వే చేయాలి

టి.నరసాపురం :అల్లంచర్లరాజుపాలెంలోని విత్తన పరిశోధన కేంద్రం భూమిని సర్వే చేసి వ్యవసాయ శాఖాధికారులకు అప్పగించాలని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు ఆదేశించారు. అల్లంచర్లరాజుపాలెంలో భూమిని గురువారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రెవెన్యూ, పోలీసు అధికారులతో మాట్లాడి ఎటువంటి గొడవలు అక్కడ జరగకుండా సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం విత్తన శుద్ధి కేంద్రానికి కేటాయించిన 40 ఎకరాలు హద్దులు చూపించి రికార్డులు వ్యవసాయ శాఖకు అప్పగించాలన్నారు. అప్పటివరకు ఆ భూముల్లో ఎటువంటి సాగు చేపట్టొద్దన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి నార్ని వెంకట్రావు మాట్లా డుతూ గత అయిదేళ్లుగా విత్తనశుద్ధి క్షేత్ర భూమి ఉన్న సర్వే నెంబరు 70లో భూమి లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా చేయాలని చూస్తున్నా మన్నారు. అయితే తాను టిడిపి సానుభూతి సర్పంచి కావడంతో తనకు సమాచారం ఇవ్వకుండా ఎంఎల్ఎ రావడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.

వేల్పుచర్లలో ఉచిత వైద్య శిబిరం

ముసునూరు :మండలంలోని వేల్పుచర్ల గ్రామ సర్పంచి మోహన రావు ఆధ్వర్యంలో ప్రభ ఆసుపత్రి వారు గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వేల్పుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఉప సర్పంచి పటాపంచల శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపసల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.85/2024

వాదులు:
1) కొనాల అహారోను
2) కొనాల సుగంధరత్నం

ప్రతివాదులు:
1) కాటికి రత్న కుమారి
2) కాటికి సీమెను, తండ్రి: ఇస్మాయేలు, చినపేట, దిరుసుమర్రు, భీమవరం మండలం.
3) కాటికి రోబోను

వాదులు ప్రతివాదులపైన కోర్టు వారి ఎదుట దాఖలు చేసిన వాదులు దావా షెడ్యూలు ఆస్థులపై స్వాధీన హక్కుభుక్తములకు Permenent Injuction కోరి దాఖలు చేసిన దావాలో 2వ ప్రతివాది వాదన ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.28-10-2024వ తేదీ పగలు గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల మీ పరోక్షమందు వాదుల పక్షం ఉత్తర్వులు కాబడును.

మందరపు వెంకటాచారి
వాదుల తరపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం,
03-10-24. సెల్: 98485 02377

NAME CHANGE

I *NIMMAKANTI ROHINI (Old Name)* same as in my passport, Residing at D.No.2-154, Sowbhagya Lakshmi Nagar, Satrampadu, Pedapadu Mandal, Vatluru, Eluru Rural, West Godavari District, Andhra Pradesh 534007, here by declare that I have changed my name as *ELURU ROHINI (New Name)* Aadhar No.6808 1569 8730, W/o ELURU SESHA MAHESH BABU.

పాస్ పోర్ట్ పోయినది

నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం (ముస్కేపాలెం) గ్రామం కు చెందిన గొలుసు మావుళ్ళమ్మ అను నేను ది:25/09/2024, బుదవారం రోజున వీసా నిమిత్తం పాలకొల్లులోని మా బంధువుల ఇంటికి వెళ్ళే సమయంలో పాలకొల్లు బస్సు స్టాండ్ దగ్గర వైజాగ్‌లో ది: 28/01/2021లో పొందిన U7328047 పాస్ పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కాబట్టి ఎవరికైనా దొరికిన నాకు అందచేయవలసినదిగా కోరి ప్రార్థిస్తున్నాను.

నా అడ్రస్ : గొలుసు మావుళ్ళమ్మ, W/o.ఏసు
D.No.4-44, ముస్కేపాలెం,
లక్ష్మణేశ్వరం, నరసాపురం మండలం,
ప. గో.జిల్లా, Ap, pin-534275,
సెల్ నెం. 9603362279.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపసల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.188/2024, O.S.No.85/2024

పిటీషనర్లు:
1) కొనాల అహారోను
2) కొనాల సుగంధరత్నం

రెస్పాండెంట్లు:
1) కాటికి రత్న కుమారి
2) కాటికి సీమెను, తండ్రి: ఇస్మాయేలు, చినపేట, దిరుసుమర్రు, భీమవరం మండలం.
3) కాటికి రోబోను

పిటీషనర్లు, రెస్పాండెంట్లుపైన కోర్టు వారి ఎదుట దాఖలు చేసిన Permenent Injuction దావాలో రెస్పాండెంట్లకు దావా పర్యవసానములు తేలు వరకు Temporary Injucion కోరి ఐ.ఎ.నెం.188/2024 పిటీషనులో 2వ రెస్పాండెంటుకు వాదన ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.28-10-2024వ తేదీ పగలు గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల మీ పరోక్షమందు పిటీషనరుల పక్షం ఉత్తర్వులు జారీ కాబడును.

మందరపు వెంకటాచారి
వాదుల తరపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం,
03-10-24. సెల్: 98485 02377

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 94/2022

1. శ్రీమతి యండపల్లి అరుణ –వాది

Vs

1. శ్రీ కుక్కల తిరుమల వెంకట శ్రీనివాస్ –ప్రతివాది

ప్రతివాది అడ్రస్: శ్రీ కుక్కల తిరుమల వెంకట శ్రీనివాస్, S/o. రామారావు, వయస్సు 54 సం॥లు, టీచర్, డో.నెం. 2-13-9, గాంధీ నగర్, వంగాయిగూడెం గ్రామం, ఏలూరు రూరల్ మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది పై నంబరు దావా బాకీ రాబట్టుకొనుటకు ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాదికి పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికి అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాదిపై అమలు జరగవలసిన నోటీసులు ప్రజాశక్తి పేపరు ప్రకటనల ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక, ప్రతివాది పై O.S. No. 94/2022 నంబరు దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 18-10-2024వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా ఉన్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాది పై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.

వాయిదా తేది: 18-10-2024

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 79979 45148

మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా

O.S.No.59/2024

వాది: చిక్కాల సత్యనారాయణ,
వేంకటేశ్వరరావు, డోరునెం.19-25-2,
రెడ్డికాలనీ, భీమవరం,
భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది: నల్లం వటపత్రసాయి,
S/o.రామారావు, నల్లం వారి వీధి, 13వ వార్డు, డోరునెం.13-20-23/2, గునిపూడి,
భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు దావాలో మీకు కోర్టు నుండి నోటీసులు పంపినను ప్రతివాది అయిన మీకు అందని దరిమిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు వేసియున్నారు. పై నెంబరు దావా ది.17-10-2024 తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ఉదయం 10.30 గంటలకు కోర్టు వారు ముందు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను వినిపించవలసినది లేని యెడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.

వాయిదా తేది: 17-10-24

వాది తరుపు న్యాయవాదులు
ఎన్.వి.పి.శేషసాయి, కె.బి.రాజశేఖర్,
అడ్వకేట్స్, భీమవరం.

In The Court Of The 7th Addl. District Judge :: Eluru (Family Court)

I.A.No.500/2022, I.A.No.919/2015
A.S.No.236/2008

Between:
Manam Subhash Chandra Bose (Died) And Others.
Proposed Party: Manam Radhika
...Petitioner /Appellant
AND
Chilakalapudi Sambasiva Rao, S/o. Veerabhadra Rao, Cultivation, Jagannadha puram (V), Pedavegi (M), Eluru District.
...Respondent

కోర్టు ప్రకటన

పై నెంబరు గల ఐ.ఎ.నెం. 500/2022లో రెస్పాండెంటు గారికి ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినా పుచ్చుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసులు అమలు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ఆర్డరు వేసినారు. కావున పై వారికి ఏమయినా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.23-10-2024వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్పు చెప్పనబడును.

Sri NEKKARGANTI NARASHIMA RAO
Eluru, Advocates, Eluru.
03-10-24. Cell: 98481 18984

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No.4/2020 in OS.No.95/2009

నెక్కంటి వెంకటరమణరావు ...డిక్రీ హోల్డర్

Vs

జక్కంశెట్టి కేశవరావు ...జడ్జిమెంట్ డేటార్ టు

జక్కంశెట్టి కేశవరావు, S/o.మావుళ్ళు,
డో.నెం. 9-64, జక్కంశెట్టివారి పాలెం
H/o.కొడమంచిలి, ఆచంట మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు E.P. గ్రంధములో జడ్జిమెంట్ డేటార్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 18-10-2024 వ తేదీన ఉ.గం.10-30 ని.ల లగాయతు పైన తెలిపిన కోర్టు నందు వేలం ద్వారా విక్రయించబడును. కావున కావలసిన వారు వేలంలో పాల్గొని క్రియం పొందగలరు.

షెడ్యూలు

1. పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట సబ్-రిజిస్ట్రారులో చేరిన కొడమంచిలి గ్రామంలో గల ఆర్.ఎస్.నెం.286/9 లో గల య. 1.04 సెంట్లులో గల భూమి దానిలో గల మంగులూరు టైల్డ్ షెడ్‌నకు హద్దులు:
తూర్పు : జక్కంశెట్టి కేశవరావు గారి స్థలం
పడమర : బాల నాగ కృష్ణవేణి గారి స్థలం
దక్షిణము: జక్కంశెట్టి కేశవరావు గారి స్థలం
ఉత్తరం: కోడేడు, మార్టేరు ఆర్ & బి రోడ్
అమీన్ విలువ రూ.10,00,000/-లు
డి.హెచ్.ఆర్.విలువ రూ. 2,00,000/-

2. పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట సబ్-రిజిస్ట్రారులో చేరిన కొడమంచిలి గ్రామంలో 360 చ.గ. స్థలము అందులో ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్, డో.నెం. 964/ఎ & అసెస్మెంట్ నెంబర్ : 1331 నకు హద్దులు:
తూర్పు : ఇరిగేషన్ బోదె
పడమర : ఇరిగేషన్ బోదె
దక్షిణము: రెస్పాండెంట్ యొక్క గార్డెన్ ల్యాండ్
ఉత్తరం: కోడేరు, మార్టేరు ఆర్ & బి రోడ్.
అమీన్ విలువ రూ.6,00,000/-లు
డి. హెచ్.ఆర్. విలువ రూ.2,00,000/-లు
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పాలకొల్లు **యం.వెంకట రామిరెడ్డి**
ది.04-10-2024 అడ్వకేటు

మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

I.A.1755/2024
in O.S.No.59/2024

పిటీషనర్/వాది:
చిక్కాల సత్యనారాయణ, S/o.వేంకటేశ్వరరావు, డోరునెం.19-25-2, రెడ్డికాలనీ, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది: నల్లం వటపత్రసాయి,
S/o.రామారావు, నల్లం వారి వీధి, 13వ వార్డు, డోరునెం.13-20-23/2, గునిపూడి, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు పిటిషన్/దావాలో కోర్టు నుండి మీకు నోటీసులు పంపినను Respondent / Defendant అయిన మీకు అందని దరిమిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు వేసియున్నారు. పై నెంబరు పిటిషన్/దావా ది.17-10-2024 తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ఉదయం 10.30 గంటలకు కోర్టు వారు ముందు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను వినిపించవలసినది లేని యెడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును. పై నెంబరు పిటిషనను పిటిషనర్ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని తోడ జప్తు చేయమని కోరుచూ దాఖలు చేశారు. కావున ఈనోటీసు లగాయితు మీరు 48 గంటలలో 3rd party Security ఇవ్వవలెను. లేనిఎడల పరోక్షంగా తోడజప్తు చేయబడును.

షెడ్యూల్

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, గునుపూడి సబ్‌డివిజన్‌లో చేరిన భీమవరం మున్సిపల్ ఏరియాలోని గునుపూడి గ్రామం తాలూకు గల జిరాయితీ పల్లం రి.స.నెం.359/1రు య.0-19ట్లు ఆరు పోర్షన్లు గల పెంకుటి యిల్లుకు హద్దులు :
తూర్పు: నర్సాపురం-భీమవరం రోడ్డు
దక్షిణం:ముచ్చర్ల రామమూర్తి గారి యిల్లు స్తలం
పడమర: మున్సిపల్ రోడ్డు
ఉత్తరం: మురుగు డ్రయిన్
యీ హద్దుల మధ్య య.0-19 ట్లు లేక చ.గ.919.6 లుకు చ.మీ 768.93ర్లు స్తలమున్న యిందలి డోర్‌నెం.13-20-23/2-6రు గల ఆరు పోర్షన్లు గల పెంకుటి యిల్లున్ను దీనిని అంటియున్న యావత్తు కలపి సామానుయున్ను దీనికి బిగించియున్న కరెంటు సర్వీసులుయున్ను, వైరింగ్ మెటీరియల్ యున్నూ వాటర్ ట్యాప్‌యున్నూ యిందలి యావత్తు యీజుమెంట్ హక్కులు, మార్గహక్కులున్నూ సహా..

వాయిదా తేది: 17-10-24

పిటీషనర్ తరుపు న్యాయవాదులు
ఎన్.వి.పి.శేషసాయి, కె.బి.రాజశేఖర్,
అడ్వకేట్స్, భీమవరం.